## డేవిడ్ ఫ్రాన్సిస్‌కు బంగారు పతకాలు



నేరేడ్‌మెట్ : ఇండో నేపాల్ రంగశాల స్టేడియం వేదికగా జరుగుతున్న సౌత్ ఏషియన్ ఇంటర్నేషనల్ క్రీడా విభాగాల్లో డేవిడ్ ఫ్రాన్సిస్ 3 బంగారు పతకాలు సాధించాడు. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు 74 ఏండ్ల విభాగంలో సికింద్రాబాద్ యాప్రాల్‌కు చెందిన డేవిడ్ ఫ్రాన్సిస్ లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రోలో పతకాలు సాధించాడు. ఫ్రాన్సిస్‌ను యాప్రాల్, కాప్రా డివిజన్ క్రీడాకారులు, స్థానికులు అభినందించారు

## నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్ : ఆర్టీసీ ప్రయాణిలకు మెరుగైన సేవలందించేందుకు, సమస్యల సత్వర పరిష్కారానికి శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మేడ్చల్ డీఎం సుధాకర్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. వినియోగదారులు 9959226152 నంబర్‌కు ఫోన్ చేసి, సమస్యలను తెలుపాలని, సూచనలు చేయాలని ఆయన కోరారు.

## రోడ్డుపై డ్రైనేజీ.. వాహనదారులకు అవస్థలు



పోచారం : రోడ్డుపై డ్రైనేజీ నిలువడంతో వాహనదారులు అవస్థలకు గురువుతున్నారు. పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలోని ఓయూ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, శివాజీ నగర్ ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ ఎంజేఆర్ మాల్ వెనుక ఉన్న రోడ్డుపై పారుతున్నది. పైపుపగిలి నీరు రోడ్డుపై ప్రవహించి దుర్వాసన వస్తున్నది. రెండు రోజులుగా అధికారులు పట్టించుకోక పోవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బంది లు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# 'శ్రమను దోచుకుంటున్నారు'



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇస్తున్న సీపీఎం నాయకులు, మున్సిపల్ కార్మికులు



ఘట్‌కేసర్ పోస్ట్‌ఆఫీస్ వద్ద ముఖ్యమంత్రికి ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న శ్రీనివాస్ గౌడ్

ఘట్‌కేసర్ : బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెడుతుందని సీఐటీయూ సీనియర్ నాయకుడు చింతల యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత విమర్శించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో కలిసి సార్వత్రిక సమ్మె నోటీసును గురువారం అందజేశారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్పొరేట్‌లకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టు కనీసవేతనం రూ.26,400 ఇవ్వాలని తీర్పునిచ్చిందని, పాలకులు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. ఘట్ కేసర్ మండల పరిధిలోని విలీన గ్రామాల మున్సిపల్ కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు మే 20 సార్వత్రిక సమ్మె లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలరాజు, సత్తెమ్మ, పద్మ, రాంచందర్ పాల్గొన్నారు.

## గురుకుల్ విద్యాలయాన్ని పరిరక్షించాలి

గురుకుల్ విద్యాలయాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని గురుకుల విద్యాలయ పూర్వవిద్యార్థి సారా శ్రీనివాస్ గౌడ్(చిన్న) డిమాండ్ చేశారు. ఘట్ కేసర్ పట్టణంలో శిథిలావస్థలోకి చేరుకున్న గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం తేవాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో భాగంగా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బాధితులకు ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## ఎల్వోసీ అందజేత

నేరేడ్‌మెట్, మే 8 : మౌలాలి డివిజన్‌కు చెందిన నలుగురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీలను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మీనాక్షినకు రూ.60 వేలు, జ్ఞానేశ్వర్‌నకు రూ. 28 వేలు, రవీందర్‌కు రూ.19,500, మహేశ్‌సింగ్‌కు రూ.18వేల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ కుటుంబాలకు ఎల్వోసీలు అందజేసి ఆదుకున్న ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, అమీనొద్దీన్, శోభన్, దినేశ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## శ్రీ రమాసహిత సత్యనారాయణ కల్యాణం



సత్యనారాయణ కాలనీలో స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం సత్యనారాయణ కాలనీలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీషిర్డీ సాయిబాబా, అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం శ్రీరమా సత్యనారాయణ కల్యాణం నిర్వహించారు. లోక కల్యాణార్థం, సిందూర్ దేశంకోసం పోరాడుతున్న సైనికులకు భగవంతుడి కృప కటాక్షాలు ఉండాలని కల్యాణ మహోత్సవం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఆలయంలో విశేష అభిషేకం,అర్చనలు, భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, అధికారులు

శామీర్‌పేట్, మే 8 : కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ హెచ్చరించారు. శామీర్‌పేట్ మండలంలోని దేవరయాంజల్‌లోని పలు విత్తన కంపెనీలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఆ మె మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలు తయారుచేసి విక్రయించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విత్తన ధ్రువీకరణ ఏడీ ఎ.శివకుమార్, మండల వ్యవసాయాధికారి రమేశ్, ఎస్ఓటీ ఎస్సై రోహిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## పలుకోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లమో ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.



## సమస్యలను పరిష్కరించండి

ఉప్పల్ : నాచారం డివిజన్‌లోని డ్రైనేజీ, తాగునీటి సరఫరా సమస్యపై జలమండలి మేనేజర్ సిరాజ్‌తో గురువారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ సమీక్ష నిర్వహించారు. టెండర్ పూర్తయిన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, మరికొన్ని ప్రతిపాదనలు సూచించారు. అన్నపూర్ణ కాలనీలో లో ప్రెషర్ సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, సీవరేజీ సూపర్‌వైజర్ రాకేశ్ పాల్గొన్నారు.

## ఎంఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఎంపీని కలిసిన దమ్మాయిగూడ నాయకులు



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన నాయకులు

కీసర : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు గురువారం కలిశారు. మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన తోట నరేశ్‌పటేల్‌తో నాయకులు ఎంపీ ఈటల , బీజేపీ సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయకులు బుద్ధి శ్రీనివాస్, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డిని కలిశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గాలి సంపత్‌యాదవ్, విక్రమ్‌సింగ్, శేఖర్‌చారి, కృష్ణ, శేఖర్, చారి, ధర్మేందర్, గోవర్ధన్‌రెడ్డి, పద్మావతి, చక్రపాణి, రఘునాథ్, లక్ష్మారెడ్డి, శేఖర్‌గౌడ్, బాలయ్య, ఆంజనేయులు, కుమార్, ఆనంద్, వెంకటేశ్వర్లు, చిరంజీవులు, రవీందర్‌రెడ్డి, పూర్ణ, లింగా సంతోష్, సుధాకర్, ప్రణీత్ పాల్గొన్నారు.

## తరగతులను సద్వినియోగం చేసుకోండి



చర్లపల్లి : కరాటే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ సూచించారు. చైతన్యనగర్ డబుల్ బెడ్‌రూం డిగ్నిటీ కాలనీలో భవాని షోటోకాన్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు, గ్రాండ్‌మాస్టర్ పృథ్వీకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు డీసీఎం రాజు, కాలనీ నాయకులు బోడ నరేశ్, రమేశ్, విద్యాసాగర్, సీతామహాలక్ష్మి, పాల్‌రాజు, మహేశ్, ప్రభాకర్, చందు, కుమార్, లక్ష్మి, భారతి, మూర్తి, వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ప్రారంభం

ఉప్పల్, మే 8 : హబ్సిగూడ స్ట్రీట్ నం. 8 వద్ద ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ ఆవరణలో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ఇంద్రఆర్కేడ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో స్ట్రీట్ నం.8, హబ్సిగూడలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈ. నరసింహాచారి, సెక్రటరీ సరళ, ట్రెజరర్ జగదీశ్వర్, పార్టీ సీనియర్ లీడర్ ప్రభాకర్ రెడ్డి , సోమిరెడ్డి, కైలాసపతి, బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ శాంతి కుమార్ , దాతలు జయరాం , సీమ శ్రీవాస్తవ , NVS మూర్తి , హరిహర వర్మ , శ్రీ లక్ష్మి, ప్రీతి, అపర్ణ, రియాంష్, రిషాన్, క్రీషిక కమల శ్రీ, ఆరుష్, సాయిదుర్గ, మహేశ్వరి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి మృతి..నివాళి

ఉప్పల్, మే 8 : ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బండారి రాజిరెడ్డి గురువారం మృతి చెందారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. హబ్సిగూడలోని నివాసంలో రాజిరెడ్డి పార్థివ దేహానికి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కె.పి. వివేకానంద, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. సోదరుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు. బండారి రాజిరెడ్డి గతంలో కాప్రా మున్సిపల్ చైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్‌గా పని చేశారు. 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా పని చేశారు.

కాప్రా : ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి (80) గురువారం ఉదయం మృతి చెందడంతో కాప్రా సర్కిల్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. అనారోగ్యంతో ఆయన ఆరోగ్యం క్షీణించి హబ్సిగూడలోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. కాప్రా, ఎల్లారెడ్డిగూడ, బక్షిగూడ, ఏఎస్ రావు నగర్, జమ్మిగడ్డ, మల్లాపూర్ ప్రాంతాల్లో పార్టీలకు అతీతంగా రాజిరెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

కాప్రా సర్కిల్‌లోని వివిధ డివిజన్ల నుంచి రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, కాలనీల ప్రతినిధులు, అభిమానులు హబ్సిగూడలోని రాజిరెడ్డి నివాసానికి తరలివెళ్లి రాజిరెడ్డి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. రాజిరెడ్డి సోదరుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఇతర సోదరులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపాలిటీ చైర్మన్, ఉప్పల్ ఎమ్మెల్యేగా రాజిరెడ్డి చేసిన సేవలను స్మరించుకున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు చీర్యాలలోని బండారి వ్యవసాయక్షేత్రంలో అంత్యక్రియలు జరుగుతాయని, మధ్యాహ్నం 3 గంటలకు హబ్సిగూడలోని నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబసభ్యులు తెలిపారు.

రామంతాపూర్ : కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసన సభ్యుడు, సంఘ సేవకుడు బండారి రాజిరెడ్డి మరణం తీరని లోటు అని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు.



నివాళులర్పిస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



జమ్మిగడ్డలో రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

## నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఎంపీఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ప్రవేశాలకు ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అలీ యావర్ జంగ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిసేబులిటీస్‌లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ కేంద్రం 2025-26 విద్యా సంవత్సరానికి బీఏఎస్ఎల్పీ, బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ), ఎంఎస్సీ (ఆడియాలజీ) కోర్సులతోపాటు డిప్లొమా స్థాయి కోర్సులను సైతం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలను ప్రవేశపరీక్షలో ప్రతిభ ఆధారంగా నిర్వహిస్తామని వివరించారు. వివరాలకు www.ayjnishd.nic.inలో చూసుకోవాలని పేర్కొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి


అల్లాపూర్ : గాయత్రినగర్‌లో లోప్రెషర్‌తో సరిపడా తాగునీరు సరఫరా కావడంలేదని ఆ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు గురువారం వార్డు కార్యాలయానికి వచ్చి కార్పొరేటర్ సబిహా బేగం వద్ద తమ గోడును వెలిబుచ్చారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, మరోవైపు లోప్రెషర్‌తో 20 నుంచి 30 నిమిషాలు సరఫరా చేస్తున్నారన్నారన్నారు. వేల రూపాయలు వెచ్చించి వాటర్‌క్యాన్లు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని మహిళలు వాపోయారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గంటకుపైగా నీరు సరఫరా అయ్యేదని, కాంగ్రెస్ పాలనలో నల్ల ఎప్పుడు వస్తుందో కళ్లలో ఒత్తులు వేసుకొని చూడాల్సిన పరిస్థితి దాపురించిందని మండిపడుతున్నారు. గాయత్రినగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను అభ్యర్థించారు. వారి సమస్య విన్న కార్పొరేటర్ స్పందించి జలమండలి అధికారులకు ఫోన్ చేసి గాయత్రినగర్‌తోపాటు ఇతర కాలనీల్లో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరానికి విశేషస్పందన



మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గురువారం సీఎంఆర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 100 మందికి వైద్య నిపుణులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం సీఎంఆర్ దవాఖానకు రావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమానాగరాజు, సీఎంఆర్ పీఆర్వో దుర్గాప్రసాద్ రెడ్డి, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, సరోజ, జ్యోతి పాల్గొన్నారు.


## హరిదాస్‌పల్లి, కీసరదాయరలో 118 ఫిర్యాదులు



రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు అందజేస్తున్న స్థానికులు

కీసర : గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తామని ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కీసరదాయర, హరిదాస్‌పల్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. కీసరదాయరలో 97, హరిదాస్‌పల్లిలో 19 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. ఆర్డీవో మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి కొత్త ఆర్ఓఆర్ చట్టంతో పరిష్కారం చేస్తామన్నారు. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలకు విముక్తి కల్గించడానికి వివరాలు పూర్తిగా తెలుపుతామన్నారు. సాదా బైనామా, సీలింగ్, మ్యూటేషన్, ఇనాం, రికార్డ్ మార్పు, సవవరణ సమస్యలు నెలకొన్నాయని, వీటిని 15 రోజుల్లో పరిష్కారం చేస్తామన్నారు. రెవెన్యూ పరంగా సమస్యలున్న భూ భారతి ద్వారా వాటిని పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేని క్లినిక్స్ పై చట్టపరమైన చర్యలు



అల్వాల్‌లో అనుమతి లేకుండా నడుస్తున్న క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

మల్కాజిగిరి, మే 8: ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ కీసర డివిజన్ డాక్టర్ సత్యవతి అన్నారు. గురువారం అల్వాల్ పరిధిలో అకస్మాత్తుగా అధికారులు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గౌరవి పాలిక్లినిక్, భువన డయాగ్నొస్టిక్ సెంటర్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గీత పాల్గొన్నారు.